గుంతలమయంగా రోడ్లు..

రోడ్లు గుంతలమయంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అప్పారెడ్డి ముఖేశ్ అన్నారు. సమస్యను డీసీ రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లామని, సానుకూలంగా స్పందించారని ఈఈ నరేందర్‌గౌడ్, ఏఈలకు ఆదేశాలు జారీ చేశారన్నారు. - మైలార్‌దేవ్‌పల్లి

బోర్డులు తొలగించిన వారిపై ఫిర్యాదు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 21 : శంషాబాద్ రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 626/1 లో ప్రభుత్వ భూమిగా పేర్కొంటున్న బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే భూ కబ్జాదారులు అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులు తొలగించారు. దీంతో బోర్డును తొలగించిన వారిపై శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ రవీందర్ దత్ తెలిపారు. అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సీఐ బాలరాజు తెలిపారు.

గురురామ్‌దాస్ జయంతి

జూబ్లీహిల్స్ : శ్రీగురు రామ్‌దాస్‌జీ మహారాజ్ జయంతిని యూసుఫ్‌గూడ మహమూద్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. వేడుకలకు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుడు, నవ యువ నిర్మాణ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వి.నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూల వర్షంతో, కరవాల ప్రదర్శనతో ఊరేగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు.

● సిక్కుల ఆరాధ్య దైవం శ్రీగురు రామ్‌దాస్‌జీ మహారాజ్ జయంతి వేడుకల్లో రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పాల్గొన్నారు. నిర్వాహకులు కార్పొరేటర్‌ను శాలువాతో సన్మానించారు.

ఫుట్‌పాత్‌పై అక్రమ డబ్బాలను తొలగించాలి



ఫుట్‌పాత్‌పై అక్రమ డబ్బాలను తొలగించాలని వినతిపత్రం అందజేస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

స్థానిక సమస్యలపై ప్రజావాణిలో రాజేంద్రనగర్ డీసీ రవికుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న అత్తాపూర్ డివిజన్ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 21: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మధుబన్ కాలనీ ప్రధాన రహదారిలోని ఫుట్‌పాత్‌లపై అక్రమంగా వెలసిన డబ్బాలను తొలగించాలని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి.కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కుమార్ మాట్లాడుతూ.. అక్రమంగా డబ్బాలను ఏర్పాటు చేయడంతో ఈ దారిగుండా ప్రయాణించే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే వీటిని తొలగించి సమస్య పరిష్కరించాలని కోరామన్నారు. దీనికి ఉపకమిషనర్ సానుకూలంగా స్పందించారని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, దిలీప్, భతర్, కిశోర్, వల్లభ్, ఉదయ్, సతీశ్ పాల్గొన్నారు.

ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు

బండ్లగూడ,అక్టోబర్ 21 : రాజేంద్రనగర్ జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఉప కమిషనర్ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణికి 7 ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు ఆయా ఫిర్యాదులను పరిశీలించిన రవికుమార్ నాలుగు ఇంజినీరింగ్ విభాగం, 1 టౌన్ ప్లానింగ్ విభాగం, 1 విద్యుత్ విభాగం,1 ట్యాక్స్ విభాగాల అధికారులకు అందజేశారు.అత్తాపూర్ డివిజన్‌కు చెందిన వనం శ్రీరాంరెడ్డి హుడా కాలనీ, నందిముస్లాయి గూడ తదితర ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదని ఫిర్యాదు చేశారు. కాగా ఆయా అధికారులు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

పెండింగ్ పనులపై దృష్టి పెట్టండి

జూబ్లీహిల్స్ : రహ్మత్‌నగర్ డివిజన్‌లో పెండింగ్ పనులపై దృష్టి పెట్టాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అధికారులను కోరారు. యూసుఫ్‌గూడలోని జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో ఏఎంసీ బాల్‌రాజ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ కృష్ణవేణిలను కలిసి రోడ్డు వెడల్పు, ట్రాఫిక్ జంక్షన్ ఏర్పాటు అంశాలపై చర్చించారు. రహ్మత్‌నగర్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు పెండింగ్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు.

యూసుఫ్‌గూడ డివిజన్ బీఆర్ఎస్ యువ నాయకుడు పోగుల నవీన్‌కుమార్ జన్మదినం సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలిసి మొక్కను అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గీతా గౌడ్, ప్రసాద్ చౌదరి, నవీన్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ పాల్గొన్నారు.
- జూబ్లీహిల్స్

హమిదుల్లానగర్‌లోని షరీఫ్ దర్గా ఉర్సు రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్నారు. సోమవారం చివరి రోజు దర్గా ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మహ్మద్ మహబూబ్ సాహబ్ తెలిపారు.
- శంషాబాద్ రూరల్

పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోటీలు



పోటీల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

కాటేదాన్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న యూత్‌క్లబ్ సభ్యులు

సిటీబ్యూరో, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకుని పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, ఫొటోగ్రాఫీ, షార్ట్‌ఫిల్మ్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు 'న్యాయపరంగా సెల్‌ఫోన్‌ను ఏ విధంగా వినియోగిస్తారు' అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, సైబరాబాద్ షీ టీమ్ విభాగం పర్యవేక్షణలో విద్యార్థులు పెద్దఎత్తున ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్నారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు షీ-టీమ్ ఇన్‌స్పెక్టర్ సునీత తెలిపారు. కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 21: త్యాగానికి, సేవకు ప్రతీక పోలీసులని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ చౌరస్తాలో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నవయువత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్తూపం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్తవ్యాన్ని నిర్వర్తించడంతో పాటు సమాజానికి తోడ్పాటు అందించడంలో పోలీసులు ముందుంటారన్నారు. వారి సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీశ్, సంస్కృతి, గోంత్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్ల పక్కనే చెత్తాచెదారం

స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపడుతున్నా.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాత్రం విఫలం అవుతున్నారు. కిస్మత్‌పూర్ రాక్‌చర్చి మీదుగా ఉన్న రోడ్డుపక్కనే చెత్త వేయడంతో డంపింగ్ యార్డును తలపిస్తున్నది. దాంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు, పాదచారులు దుర్గంధానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.
- బండ్లగూడ

ఐక్యతతో రాజ్యాధికారం సాధించుకుందాం

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ కులాల ఐక్యవేదిక గౌరవాధ్యక్షుడు నరహరి

ఖైరతాబాద్, అక్టోబర్ 21 : బీసీలందరూ ఐక్యతతో రాజ్యాధికారం సాధించుకోవాలని బీసీ కులాల ఐక్యవేదిక గౌరవాధ్యక్షుడు నరహరి పిలుపునిచ్చారు. సోమవారం లక్డీకాపూల్‌లోని హోటల్ సెంట్రల్ కోర్టులో వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పాండుయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు బీసీలు ద్వితీయ శ్రేణి ప్రజలుగా భయంతో జీవిస్తూ రాజ్యాంగ ఫలాలకు దూరంగా ఉన్నారని, పాలక వర్గాలు బీసీలను కేవలం ఓట్లుగానే చూశాయని, చట్టసభల్లో సరైన ప్రాధాన్యత కల్పించలేదన్నారు. బీసీలకు అధికారం ఇచ్చినా నడుపుకోలేరని, స్వయంగా ప్రస్తుత ముఖ్యమంత్రే ఓ సమావేశంలో అనడం, బీసీలపై పాలకులకు ఉన్న వైఖరి స్పష్టమవుతుందన్నారు. బీసీ ప్రజలు, యువకులు, విద్యావంతులు, మేధావులు తమ హక్కుల సాధనకు ముందుకు రావాలని, సమాన వాటా కోసం పోరాటాలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో వేదిక సలహాదారులు డాక్టర్ పి. వినయ్ కుమార్, ఎర్ర సత్యనారాయణ, డి. శంకర్, అక్కల బాబు గౌడ్, విజయ్, సంధ్యారాణి, అరుణ్, వేణు, గణేశ్, మహేశ్, దుర్గా ప్రసాద్, దేవేందర్ పాల్గొన్నారు.

చేతివృత్తులను.. ప్రోత్సహించేందుకు

చేతి వృత్తులను ప్రోత్సహించేందుకు సోమాజిగూడలోని హెచ్‌ఎస్‌బీసీ ఆధ్వర్యంలో సోమవారం హెల్పింగ్ హ్యాండ్ మేళా ఏర్పాటు చేశారు. ప్రముఖ నటి గీతాభాస్కర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్యాంక్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ.. డిజిటల్ డిటాక్స్ పేరుతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామని, మేళాలో డిజిటల్ వ్యర్థాలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉపాధ్యక్షురాలు సౌమ్య, సేల్స్ హెడ్ ప్రవల్లిక పాల్గొన్నారు.
- ఖైరతాబాద్

పెండింగ్ పనులు ప్రారంభించండి

వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని బస్తీల్లో పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి సోమవారం జలమండలి జీఎం హరిశంకర్‌ను కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. సింగాడకుంట, జహీరా నగర్, ఓల్డ్ వెంకటేశ్వరనగర్, వెంకటేశ్వరనగర్ ప్రాంతాల్లో మురుగు, తాగునీటి సమస్యలున్నాయని వివరించారు. నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదని, వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్లు రాంబాబు, శివకుమార్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
- బంజారాహిల్స్

ప్రివెంటివ్ మెడిసిన్‌పై దృష్టి పెట్టాలి

కేంద్ర వైద్యారోగ్యశాఖ మంత్రి జేపీ అడ్డాను కలిసి నివేదిక అందజేస్తున్న 'ఆపి' బృందం

బంజారాహిల్స్, అక్టోబర్ 21 : వైద్యరంగంలో వస్తున్న మార్పులను ప్రోత్సహించడంతో పాటు ప్రివెంటివ్ మెడిసిన్‌పై దృష్టి పెట్టేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అమెరికన్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (ఆపి)అధ్యక్షుడు డా.సతీశ్ కత్తుల కోరారు. మూడురోజుల పాటు ఢిల్లీలోని ఎయిమ్స్‌లో నిర్వహించిన 18వ గ్లోబల్ హెల్త్ సమిట్ ద్వారా నిపుణులు వెల్లడించిన అభిప్రాయాలను సోమవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా, నీతి ఆయోగ్ సభ్యులకు అందజేశామని డా. సతీశ్ తెలిపారు. క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నందున ప్రివెంటివ్ మెడిసిన్ మీద శ్రద్ధ తీసుకోవాలని, ఫ్యామిలీ మెడిసన్‌ను ప్రత్యేక రంగంగా గుర్తించాలని కోరినట్లు వెల్లడించారు. క్యాన్సర్ చికిత్సలతో పాటు పాలియేటివ్ కేర్‌లను ప్రజలకు మరింతగా అందుబాటులో తీసుకురావాలని కోరామన్నారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఆపి ప్రెసిడెంట్ (ఎలెక్ట్) డా. అమిత్ చక్రవర్తి, బీఓటీ చైర్మన్ డా. సునీల్ కాజా, రీజినల్ డైరెక్టర్ వాసు సింగ్, గ్లోబల్ మెడికల్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా. లోకేష్ ఉన్నారు.

టూరిజం అభివృద్ధికి కృషి చేయాలి

రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ వైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డిని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని టూరిజం ప్రధాన కార్యాలయంలో పటేల్ రమేశ్‌రెడ్డితో సమావేశమై కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, నాయకులు పంజాల రమేశ్, ఉస్మాన్‌పాషా, టూరిజం కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి పాల్గొన్నారు.
- హిమాయత్‌నగర్

ఎమ్మెల్యే మాగంటి హౌస్ అరెస్ట్

గ్రూప్-1 పై సుప్రీం కోర్టులో విచారణ నేపథ్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను మాదాపూర్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.
- జూబ్లీహిల్స్

పట్టణ ప్రణాళిక విభాగంలో క్లీన్ స్వీప్

జూబ్లీహిల్స్ : జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్‌మెన్లను సోమవారం ఒకేసారి బదిలీ చేశారు. శేరిలింగంపల్లి సర్కిల్ చైన్‌మెన్ లక్ష్మీనారాయణను యూసుఫ్‌గూడ సర్కిల్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు సంబంధిత చైన్‌మెన్లను తక్షణమే రిలీవ్ చేయాలని జడ్సీ ఉపేందర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. న్యూక్ ఇంజినీర్లను సైతం బదిలీ చేయనున్నట్లు తెలిపారు. కాగా యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ల స్థానంలో కొత్త అధికారులు వచ్చిన విషయం తెలిసిందే.

మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్

హిమాయత్‌నగర్ : మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలతో పాటు సర్వీస్ ప్రకారం రావాల్సిన ఇంక్రిమెంట్స్, డీఏ ఇవ్వాలన్నారు. పీఆర్సీని అమలు చేసి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ రంగంలో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలివ్వండి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్, అక్టోబర్ 21: ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ జలమండలి, జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దానం నాగేందర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సీవరేజీ సమస్యల పరిష్కారానికి ఒక్కో డివిజన్ పరిధిలో రూ.2 కోట్ల మేర ప్రతిపాదనలు తయారు చేసి తనకు అందిస్తే నిధులను మంజూరు చేయిస్తానన్నారు. హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ కుటీర్, విఠల్‌వాడీ, షేరీగేట్, పర్దాగేట్ ప్రాంతాల్లో సీవరేజీ, రోడ్డు సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పర్యటించి ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులను కోరారు. బంజారాహిల్స్‌లోని ఉదయ్‌నగర్, సింగాడకుంట, అంబేద్కర్‌నగర్, గౌరీశంకర్ కాలనీ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు పాడయ్యాయని, కొత్త రోడ్లకు ప్రతిపాదనలు ఇవ్వాలని జీహెచ్‌ఎంసీ ఈఈ విజయ్‌కుమార్‌ను ఆదేశించారు. బస్తీల్లోని పేదల కోసం 30 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నామని, సరైన స్థలాలను గుర్తించాలని సూచించారు. సమావేశంలో జలమండలి జీఎం హరిశంకర్,ఈఈ విజయ్‌కుమార్, సీనియర్ నాయకుడు రామన్‌గౌడ్ పాల్గొన్నారు.

కేశవరావు జాదవ్ స్మారక చిహ్నాలు నెలకొల్పాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్

ఖైరతాబాద్ : తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు ప్రొ. కేశవ్ రావుజాదవ్ స్మారక చిహ్నాలు నెలకొల్పాలని మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని హుస్సేనీ ఆలంలో జన్మించిన కేశవ్‌రావు 1952లో ముల్కీ ఉద్యమం, 1969 తొలి తెలంగాణ, తర్వాత మలి దశ ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. జాదవ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాలకు ఆయన నామకరణం చేయాలని, రాష్ట్రంలోని పాత పది జిల్లా కేంద్రాల్లో విగ్రహాలను నెలకొల్పాలని కోరారు. సమావేశంలో అరుణోదయ విమలక్క, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, హనుమాండ్లు, సాగరా బేగం పాల్గొన్నారు.

మా ప్రాపర్టీలకు హైడ్రాతో ఇబ్బందులు ఉండవు

వివరాలు వెల్లడిస్తున్న నరెడ్కో తెలంగాణ అధ్యక్షుడు విజయసాయి

ఖైరతాబాద్, అక్టోబర్ 21 : గృహ, ఇంటి స్థలాల కొనుగోలుదారులకు హైడ్రాతో ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వ, హైడ్రా నిబంధనల ప్రకారమే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని నారెడ్కో తెలంగాణ అధ్యక్షుడు విజయసాయి మేకా తెలిపారు. బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్‌దక్కన్‌లో సోమవారం మీడియా సమావేశంలో సెక్రటరీ జనరల్ కె. శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ లయన్ వై. కిరణ్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. నరెడ్కో తెలంగాణ ఆధ్వర్యంలో 25 నుంచి 27వ తేదీ వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 14వ నరెడ్కో ప్రాపర్టీ షో - 2024ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశానుసారంగా అన్ని అనుమతి ఉన్న వాటిని హైడ్రా ముట్టుకోదని హామీ ఇచ్చారన్నారు. ట్రైసిటీలకు తోడు ఫోర్త్ సిటీ రూపుదిద్దుకుంటున్నదని, అక్కడ కూడా రియల్ ఎస్టేట్‌కు అవకాశాలు ఉన్నాయన్నారు. ఇండిపెండెంట్ సైట్, అపార్ట్‌మెంట్లు, ఖాళీ స్థలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రూ.50 లక్షల నుంచి రూ.4 కోట్లకు పైగా విలువ చేసే ప్రాపర్టీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ప్రాపర్టీ షోలో 120కి పైగా నిర్మాణ సంస్థలు వస్తున్నాయన్నారు. రామ్కీ ఉపాధ్యక్షులు శరత్ బాబు మాట్లాడుతూ.. ఈ ప్రాపర్టీ షోలో ఇంటి స్థలాలు, గృహాలు తీసుకునే వారికి ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నామని, ఈ నెల 27 వరకు ఎవరైనా ప్రాపర్టీ బుక్ చేసుకుంటే వంద గ్రాముల బంగారం, 10వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి ఎస్‌యూవీ 700 కారును లక్కీ డ్రా ద్వారా అందజేస్తున్నామన్నారు.

శ్మశానవాటికకు గేటు ఏర్పాటు

బీఆర్ఎస్ నాయకుడు సుభాష్‌రెడ్డిని సన్మానిస్తున్న స్థానికులు

మైలార్‌దేవ్‌పల్లి : సొంత నిధులతో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ సుభాష్‌రెడ్డి హైదర్‌గూడ శ్మశానవాటికకు గేటు ఏర్పాటు చేయించారు. హైదర్‌గూడ వాసులు, నాయకులు ఆయనను సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో మొండ్ర కొమురయ్య, బండారు రమేశ్, మ్యాడం రామేశ్వరరావు, సోమారం రవీందర్, సోమారం రాజ్‌కుమార్, వనం నర్సింహ, బీట్కూరి హరినాథ్, కోలం సుధాకర్, మద్దూరి బాల సుబ్రహ్మణ్యం, కొండమీది హరినాథ్, చిట్టి గారి నరేందర్, అమరం అశోక్, గంగిడి విష్ణువర్ధన్‌రెడ్డి, యాదయ్య, పద్మారావు, శేఖర్, లక్ష్మణ్, చిత్తారి పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే ..

సరోజనీ నాయుడు వనిత ఫార్మసీ మహావిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు సోమవారం రామంజాపూర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఉన్నత్ భారత్ అభియాన్ పథకం ఆధ్వర్యంలో కుటుంబ వివరాలు సేకరించామన్నారు. అభివృద్ధి అంశాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు. వ్యవసాయ ఆధారిత గ్రామం కావడంతో మౌలిక సదుపాయల కల్పన, యువతకు ఉపాధి కల్పించే విధంగా పథకాలు ప్రవేశ పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని చెప్పారు. సర్వేలో పంచాయతీ కార్యదర్శి నాగరాజ్ పాల్గొన్నారు.
- శంషాబాద్ రూరల్

పోర్న్ వీడియోలు చూస్తూ ..

అసభ్య ప్రవర్తన

నిందితుడు అరెస్టు

బంజారాహిల్స్, అక్టోబర్ 21: మొబైల్ ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూసి..బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వ్యక్తిని ఫిలింనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన బత్తురి రమేశ్.. షేక్‌పేటలోని ఓ బేకరీలో చెఫ్‌గా పనిచేస్తున్నాడు. కాగా.. కొంత కాలంగా సెల్‌ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూస్తుండటంతో.. భరించలేక భార్య పుట్టింటికి వెళ్లిపోయింది.

దీంతో రోడ్డుపై తిరుగుతూ యువతులు కనిపించగానే ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూడడంతో పాటు వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు.ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం టోలీచౌకి అజీజ్ బాగ్ కాలనీలో హెల్త్ అండ్ గ్లో స్టోర్ వద్దకు వెళ్లిన రమేశ్.. తన ప్యాంట్ జిప్‌తీసి అసభ్యకరంగా ప్రవర్తించాడు. స్టోర్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అతడి సెల్‌ఫోన్లో పోర్న్ వీడియోలు, జేబులో కండోమ్ ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకున్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the general public that Our Clients, Mrs.Fowzia Banu W/o Md. Julfikar Azmi, & Mr. Md. Rahimuddin Amaan s/o Md. Julfikar Azmi, intends to Purchase below mentioned Schedule Property of Residential Building from Mr. Kalam Rambabu, S/o. Mr. Kalam Chinna Narasimham, Mrs. Kesamreddy Susheela, W/o. Mr. Kesamreddy Srinivas Reddy, having acquired the same under registered Sale Deed bearing Doc. No. 11791/2024, dated 16th day of August, 2024. If any person/s, institutions, Banks or any other financial Institutions or agencies have got any claim, right, title, interest or objections over the schedule property, they may contact the undersigned with all the relevant documents in writing within (7) Seven days from today, failing which the sale transaction should be would be completed by getting Sale deed registered or final transaction and objections, if any received thereafter will not be entertained and deemed to have been waived.

SCHEDULE PROPERTY

All that piece and parcel of the Residential House Property of Stilt for Parking + 2 Upper Floors on Land admeasuring 177.73 Sq.Yds or 148.58 Sq. Mts on Northen Portion of Plot No. 226/Part formed in Sy.No. 73, situated at Bandlaguda Jagir Village, Gandipet Mandal, Ranga Reddy District measuring together with a residential house constructed thereon having 2067.84 Sq.Ft of Plinth area and bounded as: North: Plot No. 225, South: Plot No. 226/Part (Southern Part) East: Plot No. 219. West : 30'-0" Wide Road.

Sd/- **M/s. VSK AND CO.,** Advocates
5B, 5th Floor, Surya Cyber Space, Opp: Image Hsptl Road, Ground floor, Madhapur, Metro Pillar No. C1762, Hyderabad-500081, Ph.No-7331144558